ప్రజలే ప్రభువులు

# ప్రజారాజ్యం

లోక్‌సత్తా 'ఇ' సమాచారపత్రం

సంపుటి : 1
సంచిక : 3
ఫిబ్రవరి 1-15,2006

# ఎన్నికల సంస్కరణల కోసం జాతీయోద్యమం

## జనవరి 26 ఓట్‌ఇండియా ప్రారంభ సదస్సు లో ప్రముఖుల అభిప్రాయాలు

జనవరి 26న హైదరాబాద్‌లో రాజకీయ సంస్కరణలపై లోక్‌సత్తా చర్చావేదిక నిర్వహించింది. ఓట్‌ఇండియా ఉద్యమం లక్ష్యాల గురించి ప్రముఖ పాత్రికేయులకు, మేధావులకు వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన ఈ చర్చా వేదిక లో రాజకీయ సంస్కరణలు అత్యవసరమనే అభిప్రాయం బలంగా వినిపించింది. ఈ సదస్సులో పాల్గొన్న కొంతమంది ప్రముఖుల అభిప్రాయలు ఇవీ.

**టి.వి. చౌదరి సి.పి.ఐ. నాయకులు:** ఎన్నికల సంస్కరణలను ఈనాడు ప్రధానమైనటువంటి ఎజెండాగా ప్రజల్లోకి తీసుకువెళ్ళే ప్రయత్నం అలాంటిశక్తిఅవసరం లోక్‌సత్తా అలాంటి శక్తిగా చేస్తున్న ప్రయత్నాన్ని అభినందిస్తున్నాను. దామాషా ఎన్నికల పద్ధతి ద్వారానే నిజమైన ప్రజాస్వామ్యం పరిరక్షించబడుతుంది. ప్రస్తుత ఎన్నికల విధానం అప్రజాస్వామిక విధానాలను ప్రోత్సహిస్తుంది. ఆయా రాజకీయ పక్షాలకున్న వాస్తవ ప్రజా మద్ధతును ఈ ఎన్నికలు ప్రతిబింబించడంలేదు. మేము ఎన్నో ఏళ్ళుగా ఈ పద్ధతి కోసం తీర్మానాలు చేస్తున్నాం. దీన్ని ప్రజల్లోకి తీసుకువెళ్ళడానికి లోక్‌సత్తా చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. దామాషా పద్ధతి రాకుండా ఎన్నికల్లో డబ్బు ప్రభావం, నేర చరితుల ప్రభావం నివారించలేము.

**కె. శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ జనరల్, ఐ.జె.యు.,** ఈ పద్ధతిలో ఉన్న లోపాలను మనం చూస్తున్నాం. కాబట్టి ఈ ఎన్నికల వ్యవస్థను మార్చాలి అనే అంశంపై పెద్దగా బేధాభిప్రాయాలు ఉండనవసరం లేదు. ఈ విధానంలో ఎదురవుతున్న కష్టాలు నష్టాలు చూస్తుంటే

## కొత్త రాజకీయ సంస్కృతి కోసం...

జయప్రకాశ్ నారాయణ, లోక్‌సత్తా నాయకుడు

లోక్‌సత్తా పదో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంలో 2006 మాకు ఎంతో కీలకమైనది. ఇప్పటివరకు ఎన్నికల్లో నేరస్థులు నిలబడకుండా నివారించడంలో, అవినీతి నిర్మూలనలో కొంత కృషిచేశాం. ఈ సంవత్సరం రాజకీయ పార్టీల ప్రక్షాళన కోసం ఉద్యమించబోతున్నాం... రాజకీయాలను ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కొత్త రాజకీయ సంస్కృతి కోసం పోరాటం మొదలుపెట్టబోతున్నాం. ఈ ఉద్యమంలో మూడు కీలక అంశాలు ఉంటాయి.

నిజాయితీపరులు ఎన్నికవడం కోసం ఎన్నికల్లో మౌలికమైన మార్పులు వచ్చేలా కృషి చేయడం, రాజకీయ పార్టీల తీరులో మార్పుకోసం కొన్ని లక్ష్యాలు, సిద్ధాంతాలు రూపొందించడం; సమర్థులూ, నిజాయితీపరులూ రాజకీయాల్లో చురుగ్గా పాల్గొనేలా చేయడం. ఈ అంశాలతో నూతన రాజకీయ సంస్కృతి కోసం ఉద్యమం మొదలవుతుంది.



(ఆంధ్రజ్యోతి ఆదివారం సంచిక సౌజన్యంతో).

అవినీతిరహిత సమాజం కోసం, ఉన్నత విలువల కోసం ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి విజువల్ మీడియా ద్వారా కూడా పని చేస్తున్నాం. అందుకే ఓ వినూత్నమైన డాక్యుమెంటరీ ఫిల్మ్‌ని రూపొందించాం. దీనిని జనవరిలో విడుదల చేసి..టీవి చానెల్స్ ద్వారా ప్రదర్శిస్తాం... రాజకీయాలన్నా, రాజకీయ నాయకులన్నా ఇప్పుడున్న చెడు అభిప్రాయాలను చెరిపేసి కొత్త సంస్కృతిని నిర్మించడమే మా లక్ష్యం.

ఎన్నికల్లో పోటీ చేయడం ఒక ఖరీదైన వ్యవహారంలాగా అయిపోయింది. ఇలాంటి విధానాన్ని కొనసాగించడానికి వీల్లేదు. మార్పు అవసరం. లోక్‌సత్తా ఉద్యమ ప్రభావం వలన ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఆస్తులు, అప్పులు, నేరచరిత్ర తెలుసుకునే హక్కు సాధించుకున్నాం. దీన్ని మరికొంత ముందుకు తీసుకువెళ్ళాలి. ఎన్నికల్లో అభ్యర్థులు వాస్తవంగా చేస్తున్న ఖర్చు ఎంత, వాళ్ళు లెక్క చెబుతున్నది ఎంత అనే విషయాలను ఇంకా గట్టిగా ప్రజలముందు ఉంచాలి. పౌరసమాజం, లోక్‌సత్తా లాంటి సంస్థలు మరింత గట్టిగా కృషి చేస్తేనే తప్ప మార్పురాదు. ఇప్పుడు లోక్‌సత్తా ప్రతిపాదిస్తున్న సంస్కరణలలో ప్రత్యక్ష ఎన్నికలు ఉండాలి. ఇప్పుడున్న పద్ధతిలోనే పక్క రాష్ట్రంలో మాదిరిగా కొందరు ముఖ్యమంత్రులు నియంతలుగా వ్యవహరిస్తున్నారు. మరి వాళ్ళని ప్రత్యక్షంగా ఎన్నుకుంటే మరింత నియంతృత్వ ధోరణులు పెరిగే అవకాశం ఉందేమో అనిపిస్తోంది. అందువల్ల ప్రస్తుత ఎన్నికలలో 50 శాతం ప్రత్యక్ష ఎన్నికలు 50 శాతం పరోక్ష ఎన్నికలు ఉండే విధంగా మార్పులు తెస్తే సరిపోతుంది.

శాసనసభలకు, లోక్‌సభకు 50శాతం అభ్యర్థుల ప్రాతిపదికన, 50 శాతం పార్టీల ప్రాతిపదికన ఎన్నికలు జరిగితే మంచి మార్పులు వస్తాయి. ఇలాంటి ప్రయత్నానికి నడుం కట్టిన లోక్‌సత్తాను, డా॥ జయప్రకాష్ నారాయణ్ గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

## దామాషా పద్ధతి ఎన్నికలే పరిష్కారం

డా॥ రామబ్రహ్మం, సెంట్రల్ యూనివర్సిటీ: రాజనీతి శాస్త్రం బోధిస్తున్నప్పుడు మాకు ఏమి అనిపిస్తున్నదంటే రొటీన్‌గా మేము పాఠ్యపుస్తకాలలో ఉన్న సంస్కరణలనే బోధిస్తూ ఉన్నాము. వాస్తవ పరిస్థితులలోకి వెళ్ళడం లేదేమో అని అనిపిస్తుంది. ఇప్పుడున్న వ్యవస్థకి ఇలాగే కొనసాగించడం వలన పరిస్థితులలో పెద్దగా మార్పు వస్తుందనే నమ్మకం లేకపోయినప్పటికి రొటీన్‌గా, వృత్తిధర్మంగా అవే పాఠాలు బోధిస్తున్నాం. వేరే ఎన్నికల పద్ధతులు ఉన్నాయి. ముఖ్యంగా దామాషా పద్ధతి అనేది చాలా ఆసక్తికరంగా ఉంది. ఇంత పెద్ద దేశంలో ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థలు లోక్‌సభ, రాజ్యసభ, శాసనసభల ఎన్నికలలో ప్రజలు పాల్గొనడం తక్కువయిపోతున్నది. దామాషా ప్రాతినిధ్యం గనుక వచ్చినట్లయితే మరింత మంది ఎన్నికల్లో పాల్గొంటారు. ఓట్లు వేస్తారు. తద్వారా ఎక్కువమందికి ప్రాతినిధ్యం లభిస్తుంది. ఎక్కువ అభిప్రాయాలు వెలుగుచూస్తాయి. ప్రజల సమస్యలకు మరిన్ని పరిష్కార మార్గాలు చర్చకు వస్తాయి. అయితే వేరే ఏదో దేశంలో విజయవంతం అయింది కాబట్టి ఆ పద్ధతి ఇక్కడ మనకు పనికొస్తుంది, అనే అభిప్రాయంతో కాకుండా, ఇక్కడ పరిస్థితులకు అనుకూలమైన పద్ధతులపై చర్చ జరగాలని నా అభిప్రాయం.

ఐ. వెంకట్రావు, ప్రెస్ అకాడమీ మాజీ ఛైర్మన్ : మొదట్లో నేను దామాషా పద్ధతికి బద్ధ వ్యతిరేకిని. దానికి ప్రధానకారణం ఏమిటంటే ఒకటో రెండో జాతీయపార్టీలు ఉంటేనే దేశ సమైక్యత, సమగ్రతకు మంచిది అనే 1960 నాటి భావాలు నాలో కూడ ఉండేవి. అదృష్టమో, దురదృష్టమో 1967 నుండి జాతీయ పార్టీల వైభవం తగ్గి ప్రాంతీయ పార్టీలకు ప్రాధాన్యత పెరగడం మొదలయింది. ఈ నేపథ్యంలో దామాషా పద్ధతి ఎన్నికల ద్వారానే మంచి ప్రజాస్వామ్యం సాధ్యమని భావిస్తున్నాను.

మాడభూషి శ్రీధర్, నల్సార్ యూనివర్శిటీ : ప్రస్తుత ఎన్నికల వ్యవస్థ మనకు పనికిరాదు, అనే విషయం ఎప్పుడో తేలిపోయింది. ఇక దీన్నే పట్టుకుని వేళ్ళాడటం అనవసరం. ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వాళ్ళ గెలిచే పద్ధతి చాలా దారుణమైనది. అనేక అక్రమ పద్ధతులకి దారి తీసింది. 1952 లో ఎమ్.వి. భద్రం శాసనసభకు ఎన్నికయ్యారు. కానీ డిపాజిట్ కోల్పోయారు. అంటే డిపాజిట్ దక్కించుకోవడానికి అవసరమైన ఓట్లు ఆయనకు రాలేదు. కానీ ప్రత్యర్థుల కన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయి. ఇంతకన్నా దారుణం ఏమైనా ఉందా? ప్రత్యామ్నాయ పద్ధతి గురించి ఆలోచించాలి. ప్రత్యామ్నాయ ఎన్నికల పద్ధతులు సాధించాలి. దాంతోపాటే అద్భుతమైన కృషి చేసి ప్రజల్లో చైతన్యం పెంచాలి.


రాహుల్ కుమార్, ఈనాడు : దామాషాపద్ధతి వలన ప్రజాస్వామానికి మరింత మేలు జరుగుతుంది. పత్రికలు చూస్తుంటే ఈ గొడవలన్నీ ఎందుకు అన్ని పదవులకి రాష్ట్ర ముఖ్యమంత్రిగానీ, ప్రధాన మంత్రిగాని వీళ్ళందరినీ ప్రత్యక్షంగా ప్రజలే ఎన్నుకుంటే బాగుంటుంది కదా అనిపిస్తుంది.

వి.హనుమంతరావు, ప్రముఖ పాత్రికేయులు : ఆర్థిక వ్యవస్థను బాగు చేయకుండా, రాజకీయ వ్యవస్థను బాగుచేయడం సాధ్యమవుతుందా అనేది నా అనుమానం. అక్రమపద్ధతుల్లో గెలుస్తున్నాడు, కాబట్టి అక్రమ మార్గాలు అవలంబిస్తున్నాడు. ఓటింగ్ పద్ధతి ఒక్కటే మారిస్తే ఎన్నికల్లో మార్పులు రావు. ముందుగా ఆర్థిక రంగాన్ని సంస్కరించి, ప్రజల్లో విద్యస్థాయిని పెంచినప్పుడే ఏ ఎన్నికల పద్ధతి వలన అయినా మార్పు వస్తుంది అని నా అభిప్రాయం.

డి. సోమసుందరం : ప్రజాస్వామ్యం జీవన విధానం అనుకున్న తర్వాత జీవితంలో మనం ఎదుర్కొనే ప్రతి విభాగం లో ప్రజాస్వామ్యం ఉండాలి. ప్రజాస్వామ్యం, రాజ్యాధికారాన్ని పొందే ఎత్తుగడ అనుకుంటే కుటుంబ ప్రజాస్వామ్యం, రాజకీయ ప్రజాస్వామ్యం, ఆర్థిక ప్రజాస్వామ్యం, సామాజిక ప్రజాస్వామ్యం, ఇలా ఇన్ని రకాల ప్రజాస్వామ్యాల గురించి, ఆలోచించాలి. ప్రజాస్వామ్యం జీవనవిధానం అని అనుకుంటే ఇది అన్ని విభాగాల్లో సైమల్టేనియస్‌గాఉండాలి, ఉంటుంది. ప్రజాస్వామ్యం క్రమేణా, అన్ని రంగాలలోనూ బలపడుతున్నదని , దీనిలో ఏదిముందు ఏది వెనుక అనే ప్రశ్నలేదని నా అభిప్రాయం.

చర్చావేదిక ప్రారంభానికి ముందు IF INDIA WINS, who loses అనే డాక్యూ డ్రామా ప్రదర్శించబడింది చర్చావేదికకు ప్రెస్ అకాడమీ ఛైర్మన్ దేవులపల్లి అమర్ అధ్యక్షత వహించారు. చర్చావేదిక అనంతరం ఓట్‌ఇండియా ప్రతిపాదిస్తున్న లక్ష్యాల గురించి పలువురు వెలిబుచ్చిన సందేహాలను నివృత్తి చేస్తూ డా॥ జయప్రకాష్ నారాయణ్ ప్రసంగించారు. మామిడి రామారెడ్డి వందన సమర్పణతో సదస్సు ముగిసింది. ✱

# జీవితాన గెలుపుందని



జీవితాన గెలుపుందని నమ్మకాన్ని పెంచుదాం
స్వర్గమనేదే ఉంటే  నేలపైకి  దించుదాం
జీవితాన గెలుపుందని నమ్మకాన్ని పెంచుదాం
స్వర్గమనేదే ఉంటే నేలపైకి దించుదాం

గగనమెంత ఉరిమినా
గిరికి చలన ముండునా?
గంగ పొంగి పొరలినా
నేలభీతి చెందునా?
ఆత్మబలం కూడగట్టి ఆకాశాన్ని వంచుదాం
స్వర్గమనేదే ఉంటే నేలపైకి దించుదాం ॥ జీవితాన ॥

ఆకులన్ని రాలినా
వేసవి వెంటాడినా
చినుకురాలకుండునా
చిగురువేయకుండునా
ఆశయాల నీరుపోసి ఆశలన్ని పెంచుదాం
స్వర్గమనేదే ఉంటే నేలపైకి దించుదాం ॥ జీవితాన ॥

పేదరికం కసరినా
పెనుచీకటి ముసిరినా
వేల జనం మేలుకుంటే
వేకువరాకుండునా
అందుకున్న విజయాలను అందరికీ  పంచుదాం
స్వర్గమనేదే ఉంటే నేలపైకి దించుదాం ॥ జీవితాన ॥

# పాఠశాలల్లో పిల్లల చదువులు ఎలా వున్నాయ్

ప్రాథమిక విద్యా స్థితిగతులపై 'అసర్ 2005' పేరుతో జరిగిన సర్వే నివేదిక జనవరి 17న న్యూఢిల్లీలో వెలువడింది. 'ప్రథమ్' సంస్థ చొరవతో దేశంలోని 509 గ్రామీణ జిల్లాల్లో 9521 గ్రామాల్లో ఈ సర్వే జరిగింది. సర్వే కార్యక్రమంలో 776 స్వచ్ఛంద సంస్థలకు చెందిన ఇరవై వేలమంది వలంటీర్లు పాలుపంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ లో సర్వే నిర్వహణా బాధ్యతను లోక్‌సత్తా స్వీకరించింది. మొత్తం 22 జిల్లాల్లో సర్వేను విజయవంతంగా పూర్తి చేసింది.

### జాతీయ స్థాయి వివరాలు

పాఠశాల నమోదు జాతీయస్థాయిలో 93.4 శాతంగా వుందని సర్వే వెల్లడించింది. 6.6 శాతం పిల్లలు బడిబైటవున్నారు. అంటే దేశ జనాభాలో 6-14 వయోవర్గంలోని బాలల్లో 1 కోటి 10 లక్షల మంది ఇంకా బడి బైట వుండటం ఆందోళన కల్గించే అంశం. సర్వశిక్షా అభియాన్ లక్ష్యాల ప్రకారం 2003 నాటికి మొత్తం బాలలంతా బడిలో వుండాల్సివుంది. బడి బైటవున్న బాలల్లో 71.2 శాతం మంది బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలోనే వున్నారు. ఇందులో రాజస్థాన్, బీహార్‌లలో బడిబైటవున్న పిల్లలశాతం 10 శాతాన్ని మించడం విచారకరమైన విషయం.

**ప్రాథమిక విద్యపై జాతీయ స్థాయి సర్వే అసర్ -2005**

పాఠశాలలో నమోదైన విద్యార్థుల్లో 75.1 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో వుండటాన్ని బట్టి ప్రభుత్వరంగ విద్య ప్రాధాన్యం వెల్లడవుతుంది. ప్రైవేటు పాఠశాలల్లో నమోదైన విద్యార్థులశాతం 16.4 శాతంగా వుంది. ప్రైవేటు పాఠశాలల్లో నమోదు హర్యానాలో 34.5 శాతం, ఉత్తరప్రదేశ్‌లో 28 శాతం, పంజాబ్ లో 25.5 శాతం, కేరళలో 22.4 శాతం, రాజస్థాన్ లో 21.9 శాతం వుండటం గమనార్హం. కేరళవంటి రాష్ట్రాలలో 22.4 శాతం ప్రైవేటు పాఠశాలల్లో నమోదు కావడాన్నిబట్టి అక్కడి ప్రభుత్వ పాఠశాలల పనితీరుపై సందేహం కలగకమానదు.

బడిబైట వున్న వారిలో 6-10 వయోవర్గంలో 52 శాతం బాలికలు కాగా 48 శాతం బాలురున్నారు. 11-14 వయోవర్గంలో బడిబైటవున్న బాలికల శాతం 55 కాగా బాలురశాతం 45గా వున్నది. దీనినిబట్టి బాలికావిద్య పట్ల ఏదో ఒక మోతాదులో వివక్ష ఇంకా కొనసాగుతున్నదని తేటతెల్లం అవుతున్నది. ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న వారిలో 60 శాతం బాలురుకాగా, బాలికల శాతం 40 మాత్రమే వుండటాన్నిబట్టి కూడా లింగ వివక్ష వుందని వెల్లడవుతున్నది

### చదువు తీరు - తెన్ను

అసర్ 2005 సర్వేలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించడానికి రెండుస్థాయిల ప్రశ్నాపత్రాలను రూపొందించడం జరిగింది. 1వ స్థాయిలో చిన్న వాక్యాలతో కూడిన చిన్న పేరాగ్రాఫ్‌ను, 2వ స్థాయిలో కొద్దిగా పొడవువాక్యాలతో కూడిన కథను ఇచ్చి చదవమని కోరడం జరిగింది.

1వ స్థాయి ప్రశ్నాపత్రంలోని సరళమైన పేరాగ్రాఫ్‌ను 35 శాతం పిల్లలు చదవలేకపోగా, 2వ స్థాయిలోని కథను 52 శాతం పిల్లలు చదవలేకపోయారని సర్వే వెల్లడించింది . ప్రాథమిక పాఠశాలల్లో చదివే విద్యార్థుల్లో 48.2 శాతం పిల్లలు పేరాగ్రాఫ్‌ను, 68 శాతం పిల్లలు కథను చదవలేకపోయారు. అప్పర్ ప్రైమరీ స్కూళ్ళల్లో చదివే పిల్లల్లో 17.2 శాతం పిల్లలు పేరాగ్రాఫ్‌ను, 31 శాతం పిల్లలు కథను చదవలేకపోయారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో 44శాతం పిల్లలు పేరాగ్రాఫ్‌ను, 65.3 శాతం పిల్లలు కథను చదవలేకపోయారు. ప్రైవేటు పాఠశాలల్లో 32 శాతం పిల్లలు పేరాగ్రాఫ్‌ను, 52.4 శాతం పిల్లలు కథను చదవలేకపోయారు. దీనిని బట్టి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ప్రమాణాలలో పెద్దగా వ్యత్యాసం లేదని వెల్లడయ్యింది.

లెక్కల సంగతి చూస్తే 6-14 వయోవర్గం లోని పిల్లల్లో 41 శాతం పిల్లలు రెండంకెల తీసివేత గాని, మూడంకెల సంఖ్యను ఒక అంకెతో భాగహారం గాని చేయలేకపోయినట్లు తేలింది. అదే వయోవర్గంలోని 24.4 శాతం పిల్లలకు రెండంకెల సంఖ్యలో, అప్పు తీసుకుని తీసివేసే లెక్క చెయ్యడం రాలేదు. ప్రాథమిక పాఠశాలల్లో 54 శాతం పిల్లలకు తేలికయిన తీసివేతలు చెయ్యలేకపోయారు. 50 శాతం పిల్లలకు భాగహారం రాలేదు. ప్రైవేటు పాఠశాల్లో సైతం ఆరు, ఏడు తరగతులు చదివే పిల్లల్లో 33.4 శాతం పిల్లలకు ప్రాథమిక స్థాయి భాగహారం లెక్కలు చెయ్యడం చేతకాలేదు. మొత్తంమీద మన పిల్లల గణితప్రావీణ్యం చాలా నాసిగా వుందని ఈ సర్వే స్పష్టంగా చెప్పింది.

### ఆంధ్రప్రదేశ్ లో అసర్-2005 సర్వే ఫలితాలు

పాఠశాల నమోదు విషయంలో ఆంధ్రప్రదేశ్ 93.6 శాతంతో 18 రాష్ట్రాల జాబితాలో 14వ స్థానంలో వుంది. బడిలో లేని విద్యార్థుల శాతం 6.4 శాతం వుంది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన ఏడు రాష్ట్రాలలో ఒకటిగా వున్నది. ఆంధ్రప్రదేశ్ లో బడిబైట పిల్లలు అధికంగా వున్న జిల్లాలలో 17.1 శాతంతో కర్నూల్, 12.3 శాతంతో తూర్పుగోదావరి,12.1 శాతంతో విజయనగరం, 11.4 శాతంతో కడప, 10.8 శాతంతో వరంగల్, 10.6 శాతంతో

గుంటూరు జిల్లాలు ముందున్నాయి. ఈ తర్వాత స్థానాలలో 9.9. శాతంతో మహబూబ్‌నగర్, 7.9 శాతంతో ప్రకాశం, 7.5 శాతంతో చిత్తూరు, 5.8 శాతం తో నెల్లూరు, 5.3 శాతంతో శ్రీకాకుళం, విశాఖజిల్లాలు, 5 శాతంతో పశ్చిమ గోదావరి, 4.2 శాతంతో రంగారెడ్డి జిల్లాలు నమోదయ్యాయి. బడిబైట వున్న పిల్లలు తక్కువ వున్న జిల్లాల్లో 3.7 శాతం తో కృష్ణా, మెదక్, జిల్లాలు, 3.6 శాతంతో నిజామాబాద్, 3.2 శాతంతో కరీంనగర్ జిల్లాలు వున్నాయి. ఖమ్మం, అనంతపురం సంఖ్యలను పరిగణనలోనికి తీసుకోకపోవడంతో ఆ వివరాలు వెల్లడి కాలేదు . బడిబైట వున్న పిల్లలో 6-10 వయోవర్గంలో బాలికలు 47 శాతం వుండగా, బాలురు 53శాతం వున్నారు. 11-14 వయోవర్గంలో బాలికలు 58 శాతం వుండగా, బాలురు 42 శాతం వున్నారు. జాతీయ సగటుతో పోలిస్తే 11-14 వయోవర్గంలో బడిబైట వున్న బాలికల శాతం మన రాష్ట్రంలో అధికంగా వుండడం గమనార్హం. జాతీయ సగటు 55 కాగా మనరాష్ట్రం 58 శాతంతో వెనుకబడివుంది.

మన రాష్ట్రంలో చదువు, రాత లెక్కల విషయంలో విద్యార్థుల ప్రమాణాలు ఏ విధంగా వున్నదీ సర్వే వెల్లడించింది. 7-14 వయోవర్గంలో పేరా చదవలేనివారు 28.6 శాతం కాగా, కథ చదవలేనివారు 46.9 శాతం వున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో వున్న వారిలో పేరా చదవలేనివారు 39.6 శాతం కాగా, కథ చదవలేనివారు 61.8 శాతం వున్నారని తేలింది. అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో వున్నవారిలో పేరా చదవలేని వారు 15.1 శాతం కాగా, కథ చదవలేనివారు 28.5 శాతం వున్నారు.

ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే వారిలో పేరా చదవలేని వారు 39.6 శాతం ఉండగా కథ చదవలేని వారు 63 వున్నారని తేలింది. ప్రైవేటు, ప్రాథమిక పాఠశాలల్లో పేరా చదవలేని వారు 34 శాతం కాగా, కథ చదవలేనివారు 55.9 శాతం వున్నారు. ఇక లెక్కలు సంగతి చూస్తే 7-14 వయోవర్గంలో తీసివేతగాని, భాగహారంగాని చెయ్యలేనివారు 32.2 శాతం వుండగా, భాగహారం చెయ్యలేనివారు 59.1 శాతం వున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో చదివేవారిలో తీసివేత చెయ్యలేని వారు 41.6 శాతం వుండగా భాగహారం చెయ్యలేనివారు 70.9 శాతం వున్నారు. అప్పర్ ప్రైమరీ స్కూళ్ళలో తీసివేత చెయ్యలేని వారిశాతం 20.7 శాతం కాగా, భాగహారం చెయ్యలేని వారి శాతం 44.5 శాతం వుంది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో చదివే పిల్లల్లో 40.2 శాతం రెండంకెల తీసివేత చెయ్యలేకపోయారు. 71.7 శాతం మూడంకెల సంఖ్యను ఒక అంకెతో భాగహారం చెయ్యలేకపోయారు.

పిల్లల విద్యాప్రమాణాలను జిల్లాలవారీగా కూడా విశ్లేషించడం జరిగింది. కథను చదవగలిగే పిల్లల శాతాలనుబట్టి జిల్లాల ర్యాంకులను రూపొందించారు. 5వ తరగతి చదువుతూ చిన్న కథను చదవలేని వారిశాతం విజయనగరం జిల్లాలో 13.9 శాతం, కృష్ణాలో 21.7 శాతం, ప్రకాశం లో 22.5 శాతం, చిత్తూరులో 27.2 శాతం నెల్లూరులో 28.1 శాతం వున్నది. ఇక అట్టడుగున వున్న జిల్లాలలో 75.4 శాతంతో మెదక్, 56.3 శాతంతో మహబూబ్‌నగర్, 53.5 శాతం తో నిజామాబాద్, వరంగల్ 52.8 శాతంతో కడప జిల్లాలు వున్నాయి.

చిన్న భాగహారం చెయ్యలేని పిల్లల శాతాల్లో 23.4 శాతంతో విజయనగరం, 27.9 శాతంతో కృష్ణా, 31 శాతంతో చిత్తూరు, 34.8 శాతంతో అదిలాబాద్, 35.4శాతంతో కర్నూలు మెరుగ్గా వున్నాయి. అట్టడుగున వున్న జిల్లాల్లో 76.2 శాతంతో మెదక్, 69.6 శాతంతో కరీంనగర్, 68.5 శాతంతో రంగారెడ్డి, 68.2 శాతంతో వరంగల్, 62.5 శాతంతో మహబూబ్‌నగర్ జిల్లాలు ఉన్నాయి.

ఉపాధ్యాయుల హాజరు విషయం పరిశీలిస్తే సందర్శన రోజున సగటున 78.7 శాతం ఉపాధ్యాయులు బడిలో వున్నారని సర్వే తెలిపింది. మొత్తం ఉపాధ్యాయులంతా హాజరైన పాఠశాలల సంఖ్య 45.1 శాతం మాత్రమే వున్నది. ఒక ఉపాధ్యాయుడు కూడా హాజరుకాని పాఠశాలలు కేవలం 3.8 శాతం మాత్రమే వున్నాయి. విద్యార్థుల హాజరు 76 శాతం వున్నది. నమోదైన వారిలో 50 శాతంకంటే తక్కువ హాజరైన పాఠశాలల శాతం 8.6 శాతం వున్నది.

ప్రాథమిక పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల సరఫరా 96 శాతం వుండగా, మధ్యాహ్నభోజన పథకం నూటికినూరు శాతం పాఠశాలల్లో అమలు జరుగుతున్నదని వెల్లడయ్యింది.

ఆంధ్రప్రదేశ్ లోని 22 జిల్లాల్లో నాలుగు వందలకు పైగా గ్రామాల్లో జరిగిన సర్వేలో నమోదు విషయంలో మనం 14వ స్థానంలో, డ్రాపవుట్స్ విషయంలో బీహార్, మణిపూర్, నాగాలాండ్, రాజస్థాన్, ఒరిస్సా, అస్సాం సరసన 7వ స్థానంలో వున్నామన్న విషయం వెల్లడయ్యింది. నమోదు విషయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో సంప్రదాయక ఆలోచనలకు భిన్నంగా చాలా తెలంగాణా జిల్లాలు ముందంజలో వున్నాయన్న విషయం తేటతెల్లమయ్యింది. బాలికల నమోదు విషయంలో, డ్రాపవుట్స్ విషయంలో మనం జాతీయ సగటు కంటే క్రిందిస్థాయిలో వున్నామని, తెలంగాణా జిల్లాలు వెనుకబడివున్నాయని, రాయలసీమ జిల్లాలు మెరుగ్గా వున్నాయని సర్వే వెల్లడించింది. ఐ.టి.కి రాజధానిగా గొప్పలు చెప్పుకునే మనరాష్ట్రంలో పిల్లలు లెక్కల్లో వెనుకబడివుండటం ఆందోళన కలిగించే అంశం. సర్వే ఫలితాలను మరింత లోతుగా విశ్లేషించి, ప్రాథమిక విద్యను మెరుగు పరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం, ఉపాధ్యాయులు, పౌరసమాజం దృష్టి సారించాల్సివుంది. ✸

# సూక్తులు

1. పిరికివాడు క్షణం క్షణం మరణిస్తాడు. ధైర్యవంతుడు ఒక్కసారే మరణిస్తాడు మనిషి ధైర్యవంతుడు కావాలి.
- స్వామి వివేకానంద

2. ఎంత పాండిత్య పోగు చేసుకున్నామన్నది కాదు. ఎంత అవగాహన చేసుకున్నాం అన్నది ముఖ్యం
- జిడ్డు కృష్ణమూర్తి

3. మనుషులకు జ్ఞానం నాలుగు రకాలుగా సంక్రమిస్తుంది. గురువు చెప్పడం వల్ల, తనంతట తాను తెలుసుకోవడం వల్ల, సహచరుల వల్ల, అనుభవం వల్ల
- సూక్తి ముక్తావళి

4. జడప్రాయంగా వున్న అమిత జ్ఞానము కన్న, చైతన్య రూపంలో వున్న పరిమిత జ్ఞానం మిన్న
- ఖలీ జీబ్రాన్

5. గతం నాస్తి కాదు. అనుభవాల ఆస్థి - లాల్‌బహదూర్ శాస్త్రి

6. నీ ప్రవర్తనే నీకు మిత్రులను,శత్రువులను సృష్టిస్తుంది - చాణక్యుడు

7. జ్ఞానులు మౌనంగా వుంటారు. నిపుణులు మాట్లాడతారు. మూర్ఖులు వితండవాదం చేస్తారు
- జర్మన్ సామెత

8. న్యాయం గెలుస్తుందన్నమాట నిజమే కాని గెలిచినదంతా న్యాయం కాదు.
- శ్రీశ్రీ

9. సంపదపోతే తిరిగి కూడబెట్టుకోవచ్చు. ఆరోగ్యం, దెబ్బతింటే తిరిగి పొందవచ్చు. కాని మంచితనం దెబ్బతింటే తిరిగి సంపాదించుకోలేం
- సూక్తిముక్తావళి

10. ప్రేమ ఇస్తుందే కాని ఇమ్మని కోరదు. బాధలను సహిస్తుందే కాని ప్రతికారం తలపెట్టదు.
- గాంధీజీ

11. సోమరితనం మనిషికి మహా శత్రువు - ప్రయత్నం మంచిబంధువు ప్రయత్నం చెయ్యడం వల్ల మనిషికి దుఃఖం కలుగదు
- భర్తృహరి

12. కష్టాలను చూసి భయపడి పారిపోకూడదు. అవే మనకు పరీక్షలు
- నెహ్రూ

# మాక్స్ డెయిరీల రద్దు రాజ్యాంగ విరుద్ధం

డా॥ జయప్రకాష్ నారాయణ్

ఎప్పుడో మాక్స్ పరిధిలోకి వెళ్ళిన డెయిరీలను రద్దు చెయ్యడం రాజ్యాంగ విరుద్ధమని డా॥ జయప్రకాష్ నారాయణ్ 8-2-2006 న హైదరాబాద్‌లో జరిగిన పత్రికా సమావేశంలో ప్రకటించారు. రాష్ట్రంలో డెయిరీల వద్ద రూ. 55 కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి మాత్రమే ఉంది. ఇందులోనూ రూ. 35 కోట్ల ఆస్తి ప్రభుత్వ ఆధీనంలోని ఫెడరేషన్ వద్దే ఉంది. ప్రభుత్వం మాత్రం వందల కోట్ల విలువైన ఆస్తులు ఉండిపోయాయని అంటోంది. పోనీ.. అంత మొత్తం ఆస్తులు ఉన్నాయనుకున్నా స్వాధీనం చేసుకోవడమేనా? మరి ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి సంస్థలకు రూ. వందల కోట్ల విలువైన భూమిలిచ్చింది. మంత్రులెవరైనా ఆ సంస్థల అనుమతి లేకుండా వాటి గేటు వెళ్ళగలరా అని ఆయన ప్రశ్నించారు.

సహకార సంఘలకు మరింత స్వయం ప్రతిపత్తి కల్పించేందుకు కేంద్రం చొరవ తీసుకుని రాజ్యాంగ సవరణ చేయటానికి ప్రయత్నిస్తుంటే.. రాష్ట్ర సర్కారు రాజ్యాంగ నిరక్షరాస్యతతో, రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని పేర్కొన్నారు. బడితె ఉన్నవాడిదే బర్రె అన్న రీతిలో వ్యవహరిస్తోందని, ప్రజాస్వామ్యంలో ఇది అంగీకారయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. మాక్స్ చట్టం పరిధిలోని డెయిరీల పాలక వర్గాల్ని రద్దుచేసి సహకార చట్టం (1964)లోకి మార్చడం రాజ్యాంగం కల్పించిన హక్కును కాలరాయడమేనని విలేఖరుల సమావేశంలో విమర్శించారు. నాబార్డు, ఆర్‌బిఐ వంటి సంస్థలన్నీ సహకార సంస్థల స్వయం ప్రతిపత్తిని కోరుతుంటే ఇక్కడ దానికి విరుద్ధంగా జరుగుతోందన్నారు. వీటిని కేంద్రం దృష్టికి తీసుకెళతామని తెలిపారు. ఇంకేమన్నారంటే.. నిష్పాక్షికంగా వ్యవహరించే మధ్యవర్తిని నియమించి డెయిరీల ఆస్తులు, అప్పుల వివరాలు సేకరించి, ప్రభుత్వానికి ఏమైనా రావాల్సి ఉంటే తీసుకోవచ్చు. దీనిపై విశాఖ డెయిరీ పలుసార్లు రాసినా సర్కారు పట్టించుకోలేదు. 15 లక్షల మంది రైతుల కుటుంబాలతో ముడిపడిన డెయిరీలతో ఇష్టానుసారం వ్యవహరిస్తోంది. ఫెడరేషన్ పరిధిలో ఉండిపోయిన చిత్తూరు, కడప, గోదావరి డెయిరీలు మూతబడ్డాయి. ఇవి మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుతం సీ.ఎం, పాడి పరిశ్రమ మంత్రుల సొంత జిల్లాల్లోనివే. అయినా వాటిని పునరుద్ధరించటానికి ప్రభుత్వం చేసిందేమీ లేదు. ఫెడరేషన్‌లో 2,500 మంది ఉద్యోగులున్నా కేవలం 2.7 లక్షల లీటర్లే సేకరిస్తోంది. మాక్స్‌లోని డెయిరీలు కేజీ వెన్నకి రూ.195-225 చొప్పున ధర ఇస్తుంటే, ప్రైవేటు డెయిరీల రూ, 170-175, ఫెడరేషన్ రూ.160-165 మధ్య ఇస్తున్నాయి. చిత్తూరు వంటి జిల్లాల్లో కరువు, ఏర్పడితే పాడిపై వచ్చే ఆదాయం, ప్రత్యేకించి లీటరుపై వచ్చే రూపాయి, రెండ్రుపాయలే రైతులకు బతుకుదెరువు అవుతుందని అన్నారు.

## పాల ఉత్పత్తిదారులకు వివిధ యూనియన్లు చెల్లిస్తున్న ధర (గేదే పాలకు రూ॥)

| యూనియన్/సం॥ | 96-97 | 97-98 | 98-99 | 99-00 | 00-01 | 01-02 | 02-03 | 03-04 | 04-05 | 05-06 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| గుంటూరు | 9.14 | 9.55 | 10.28 | 10.92 | 10.80 | 10.48 | 10.83 | 11.80 | 12.53 | 13.02 |
| కృష్ణ | 9.72 | 10.18 | 10.51 | 11.65 | 11.89 | 11.38 | 11.46 | 12.45 | 13.37 | 14.21 |
| కర్నూలు | 9.36 | 9.80 | 10.10 | 10.46 | 10.79 | 10.72 | 10.74 | 11.72 | 12.39 | 12.88 |
| నల్గొండ | 9.46 | 10.31 | 10.86 | 11.31 | 11.54 | 11.28 | 11.42 | 12.02 | 12.81 | 13.30 |
| నెల్లూరు | 9.12 | 9.62 | 10.41 | 10.93 | 10.99 | 10.78 | 10.98 | 11.76 | 12.74 | 13.65 |
| ప్రకాశం | 9.12 | 9.63 | 10.30 | 11.06 | 11.03 | 10.71 | 10.78 | 11.76 | 12.81 | 13.79 |
| విశాఖపట్నం | 9.83 | 9.85 | 10.42 | 11.09 | 11.01 | 11.60 | 12.03 | 12.74 | 13.30 | 14.00 |
| ఎ.పి.డి.డి.సి.ఎఫ్ | 8.62 | | | | | 10.01 | | | | 12.25 |

* (ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ - 1964 చట్టం ప్రకారం సహకార శాఖ అధీనంలోనే వున్న సంస్థల సమాఖ్య)

# పంచాయితీలు ప్రజారాజ్యం

ప్రజలే ప్రభువులు

## లోక్‌సత్తా

స్థానిక నాయకత్వ శిక్షణ

**తెలుసుకోదగ్గ సమాచారం**

## రాష్ట్రంలో పంచాయితీలు, మండల పరిషత్తులు

| జిల్లా పేరు | వైశాల్యం చ.కి.మీ | రెవెన్యూ డివిజన్లు | మండల పరిషత్తులు | పంచాయితీలు |
|---|---|---|---|---|
| 1. శ్రీకాకుళం | 5,800 | 3 | 38 | 1112 |
| 2. విజయనగరం | 6,500 | 2 | 34 | 930 |
| 3. విశాఖపట్నం | 11,200 | 3 | 43 | 974 |
| 4. తూర్పు గోదావరి | 10,800 | 5 | 60 | 1000 |
| 5. పశ్చిమ గోదావరి | 7,700 | 3 | 46 | 887 |
| 6. క్రిష్ణ | 8,700 | 4 | 50 | 971 |
| 7. గుంటూరు | 11,400 | 3 | 57 | 1027 |
| 8. ప్రకాశం | 17,600 | 3 | 56 | 1045 |
| 9. నెల్లూరు | 13,100 | 3 | 46 | 968 |
| 10. చిత్తూరు | 15,200 | 3 | 66 | 1425 |
| 11. కడప | 15,400 | 3 | 51 | 841 |
| 12. అనంతపూర్ | 19,100 | 3 | 63 | 1003 |
| 13. కర్నూలు | 17,700 | 3 | 54 | 897 |
| 14. మహబూబ్‌నగర్ | 18,400 | 5 | 64 | 1351 |
| 15. రంగారెడ్డి | 7,500 | 3 | 37 | 706 |
| 16. హైదరాబాద్ | 200 | 2 | - | - |
| 17. మెదక్ | 9,700 | 3 | 45 | 1060 |
| 18. నిజామాబాద్ | 8,000 | 3 | 36 | 718 |
| 19. ఆదిలాబాద్ | 16,100 | 5 | 52 | 866 |
| 20. కరీంనగర్ | 11,800 | 5 | 57 | 1195 |
| 21. వరంగల్ | 12,900 | 5 | 51 | 1016 |
| 22. ఖమ్మం | 16,000 | 4 | 46 | 774 |
| 23. నల్గొండ | 14,200 | 4 | 59 | 1177 |
| ఆంధ్రప్రదేశ్ | 2,75,000 | 80 | 1111 | 21943 |

# జిల్లాల వారీగా జనాభా వివరాలు (వేలలో)

| జిల్లా పేరు | మొత్తం జనాభా | షెడ్యూల్ కులాల జనాభా | షెడ్యూల్ తెగల జనాభా | అక్షరాస్యత శాతం | గ్రామీణ జనాభా |
|---|---|---|---|---|---|
| 1. శ్రీకాకుళం | 2538 | 230 | 151 | 55.3 | 2259 |
| 2. విజయనగరం | 2249 | 238 | 215 | 51.1 | 1837 |
| 3. విశాఖపట్నం | 3832 | 291 | 557 | 60.0 | 2301 |
| 4. తూర్పు గోదావరి | 4902 | 882 | 191 | 65.5 | 3749 |
| 5. పశ్చిమ గోదావరి | 3804 | 729 | 97 | 73.5 | 3053 |
| 6. క్రిష్ణ | 4188 | 747 | 107 | 68.8 | 2844 |
| 7. గుంటూరు | 4465 | 818 | 208 | 62.5 | 3180 |
| 8. ప్రకాశం | 3059 | 651 | 118 | 57.4 | 2592 |
| 9. నెల్లూరు | 2669 | 588 | 242 | 65.1 | 2070 |
| 10. చిత్తూరు | 3746 | 702 | 128 | 66.8 | 2935 |
| 11. కడప | 2602 | 409 | 61 | 62.8 | 2014 |
| 12. అనంతపూర్ | 3640 | 515 | 127 | 56.1 | 2721 |
| 13. కర్నూలు | 3529 | 628 | 70 | 53.2 | 2712 |
| 14. మహబూబ్‌నగర్ | 3514 | 601 | 279 | 44.4 | 3143 |
| 15. రంగారెడ్డి | 3575 | 520 | 146 | 66.2 | 1637 |
| 16. హైదరాబాద్ | 3830 | 307 | 35 | 78.8 | - |
| 17. మెదక్ | 2670 | 470 | 135 | 51.6 | 1131 |
| 18. నిజామాబాద్ | 2346 | 348 | 166 | 52.0 | 973 |
| 19. అదిలాబాద్ | 2488 | 461 | 417 | 52.7 | 913 |
| 20. కరీంనగర్ | 3492 | 650 | 91 | 54.9 | 1411 |
| 21. వరంగల్ | 3246 | 551 | 458 | 57.1 | 1294 |
| 22. ఖమ్మం | 2579 | 427 | 683 | 56.9 | 1021 |
| 23. నల్గొండ | 3248 | 576 | 342 | 57.2 | 1386 |
| ఆంధ్రప్రదేశ్ | 76210 | 12339 | 5024 | 60.7 | 27464 |

## జిల్లాలు,కుటుంబాల సంఖ్య : మంచినీళ్ళు, మరుగుదొడ్లు, డ్రైనేజి వసతులు

| జిల్లాల పేర్లు | మంచినీటి వసతి | | | | (అంకెలు వేలలో) |
|---|---|---|---|---|---|
| | మొత్తం కుటుంబాలు | టాప్ వసతి ఉన్నవి | చేతి పంపులు | లెట్రిన్ లేని కుటుంబాలు | డ్రైనేజీ లేని కుటుంబాలు |
| 1. శ్రీకాకుళం | 593 | 60.7 | 168.4 | 509.0 | 340.5 |
| 2. విజయనగరం | 517 | 91.2 | 182.3 | 431.8 | 218.7 |
| 3. విశాఖపట్నం | 863 | 279.4 | 233.2 | 557.7 | 414.5 |
| 4. తూర్పు గోదావరి | 1181 | 470.2 | 293.7 | 760.3 | 714.0 |
| 5. పశ్చిమ గోదావరి | 923 | 623.4 | 134.2 | 562.0 | 516.4 |
| 6. క్రిష్ణ | 968 | 491.8 | 243.4 | 502.7 | 476.4 |
| 7. గుంటూరు | 1064 | 366.2 | 425.9 | 652.4 | 383.2 |
| 8. ప్రకాశం | 715 | 216.9 | 245.0 | 553.1 | 411.8 |
| 9. నెల్లూరు | 644 | 278.4 | 211.2 | 460.5 | 378.0 |
| 10. చిత్తూరు | 848 | 565.0 | 178.4 | 622.3 | 413.8 |
| 11. కడప | 583 | 309.6 | 210.7 | 419.5 | 280.8 |
| 12. అనంతపూర్ | 783 | 507.4 | 211.3 | 593.4 | 425.4 |
| 13. కర్నూలు | 697 | 396.0 | 202.5 | 515.8 | 307.1 |
| 14. మహబూబ్‌నగర్ | 722 | 386.4 | 263.0 | 588.7 | 399.7 |
| 15. రంగారెడ్డి | 718 | 451.3 | 129.0 | 287.8 | 197.9 |
| 16. హైదరాబాద్ | 651 | 596.0 | 19.9 | 30.5 | 30.3 |
| 17. మెదక్ | 529 | 306.2 | 143.8 | 395.9 | 177.6 |
| 18. నిజామాబాద్ | 478 | 286.5 | 101.7 | 350.8 | 133.7 |
| 19. అదిలాబాద్ | 519 | 139.4 | 163.6 | 394.9 | 281.0 |
| 20. కరీంనగర్ | 815 | 336.5 | 111.0 | 598.2 | 432.8 |
| 21. వరంగల్ | 724 | 350.9 | 140.4 | 531.5 | 463.8 |
| 22. ఖమ్మం | 586 | 185.0 | 214.8 | 416.1 | 387.5 |
| 23. నల్గొండ | 729 | 411.6 | 171.1 | 555.8 | 378.0 |
| ఆంధ్రప్రదేశ్ | 16850 | 8106.0 | 4399.1 | 11290.7 | 8162.9 |

# జిల్లాలు : పాఠశాలలు, హాస్టళ్ల వివరాలు

| జిల్లా పేరు | ప్రాథమిక పాఠశాలలు | ప్రాథమిక ఉన్నత పాఠశాలలు | హైస్కూళ్లు | టీచర్ విద్యార్థి నిష్పత్తి | డ్రాప్ అవుట్స్ (1-7క్లాసులమధ్య శాతం) | షెడ్యూల్ కులాల హాస్టళ్లు | షెడ్యూల్ తెగల హాస్టళ్లు |
|---|---|---|---|---|---|---|---|
| 1. శ్రీకాకుళం | 2869 | 800 | 350 | 34 | 51.76 | 59 | 10 |
| 2. విజయనగరం | 2406 | 421 | 306 | 32 | 55.71 | 55 | 21 |
| 3. విశాఖపట్నం | 3555 | 485 | 476 | 39 | 46.56 | 77 | 36 |
| 4. తూర్పు గోదావరి | 3262 | 814 | 625 | 36 | 46.29 | 117 | 21 |
| 5. పశ్చిమ గోదావరి | 2520 | 488 | 452 | 37 | 48.84 | 151 | 20 |
| 6. క్రిష్ణ | 2519 | 698 | 465 | 32 | 47.30 | 161 | 19 |
| 7. గుంటూరు | 2996 | 402 | 509 | 34 | 56.17 | 90 | 32 |
| 8. ప్రకాశం | 3094 | 491 | 414 | 33 | 62.02 | 111 | 22 |
| 9. నెల్లూరు | 2951 | 552 | 396 | 27 | 57.81 | 146 | 23 |
| 10. చిత్తూరు | 4436 | 1015 | 636 | 30 | 37.74 | 121 | 16 |
| 11. కడప | 3132 | 668 | 484 | 28 | 42.97 | 142 | 9 |
| 12. అనంతపూర్ | 3212 | 710 | 466 | 40 | 49.01 | 120 | 17 |
| 13. కర్నూలు | 2225 | 612 | 497 | 37 | 51.54 | 95 | 10 |
| 14. మహబూబ్‌నగర్ | 2857 | 862 | 605 | 34 | 72.42 | 92 | 20 |
| 15. రంగారెడ్డి | 2317 | 799 | 871 | 30 | 47.06 | 59 | 11 |
| 16. హైదరాబాద్ | 1293 | 483 | 877 | 31 | 08.60 | 17 | 7 |
| 17. మెదక్ | 2052 | 592 | 468 | 38 | 63.99 | 84 | 16 |
| 18. నిజామాబాద్ | 1779 | 639 | 476 | 33 | 48.39 | 61 | 13 |
| 19. అదిలాబాద్ | 3248 | 647 | 483 | 34 | 67.05 | 72 | 46 |
| 20. కరీంనగర్ | 2474 | 917 | 885 | 30 | 35.53 | 96 | 14 |
| 21. వరంగల్ | 2748 | 817 | 799 | 31 | 57.69 | 90 | 40 |
| 22. ఖమ్మం | 2620 | 573 | 441 | 35 | 60.17 | 78 | 46 |
| 23. నల్గొండ | 2797 | 625 | 678 | 35 | 46.10 | 116 | 36 |
| ఆంధ్రప్రదేశ్ | 63362 | 15110 | 12649 | 33 | 51.52 | 2210 | 505 |

# జిల్లాలు : ప్రాథమిక ఆరోగ్యం కేంద్రాల సమాచారం

| జిల్లా పేరు | ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు | పడకలు | డిస్పెన్సరీలు | డాక్టర్లు | కాంట్రాక్ట్ డాక్టర్లు |
|---|---|---|---|---|---|
| 1. శ్రీకాకుళం | 61 | 934 | - | 214 | - |
| 2. విజయనగరం | 53 | 620 | 14 | 220 | 5 |
| 3. విశాఖపట్నం | 64 | 2,637 | 11 | 627 | 5 |
| 4. తూర్పు గోదావరి | 72 | 2,153 | 15 | 582 | 12 |
| 5. పశ్చిమ గోదావరి | 63 | 918 | 35 | 212 | 7 |
| 6. క్రిష్ణ | 64 | 1,528 | 14 | 487 | 6 |
| 7. గుంటూరు | 66 | 2,263 | 12 | 562 | 4 |
| 8. ప్రకాశం | 72 | 824 | 6 | 229 | 2 |
| 9. నెల్లూరు | 62 | 1,297 | 11 | 230 | 4 |
| 10. చిత్తూరు | 71 | 1,844 | 14 | 583 | 10 |
| 11. కడప | 85 | 828 | 10 | 241 | 3 |
| 12. అనంతపూర్ | 62 | 1,120 | 6 | 404 | 6 |
| 13. కర్నూలు | 72 | 2,083 | 10 | 553 | 7 |
| 14. మహబూబ్‌నగర్ | 75 | 1,067 | 15 | 258 | 2 |
| 15. రంగారెడ్డి | 35 | 1,275 | 5 | 201 | 1 |
| 16. హైదరాబాద్ | - | 6,491 | 55 | 1382 | 30 |
| 17. మెదక్ | 61 | 918 | 9 | 212 | 9 |
| 18. నిజామాబాద్ | 40 | 974 | 2 | 158 | 11 |
| 19. అదిలాబాద్ | 64 | 962 | 9 | 214 | 7 |
| 20. కరీంనగర్ | 65 | 1,044 | 2 | 221 | 1 |
| 21. వరంగల్ | 60 | 1,531 | 5 | 453 | 5 |
| 22. ఖమ్మం | 53 | 765 | 4 | 185 | - |
| 23. నల్గొండ | 66 | 892 | 3 | 232 | 2 |
| ఆంధ్రప్రదేశ్ | 1,386 | 34,968 | 266 | 8660 | 139 |

# రాష్ట్రంలో పరస్పర సహాయ సహకార సంఘాల చట్టం ద్వారా (మాక్స్) నమోదైన పాల సహకార సంఘాలు

## నికర లాభం ( లక్షల్లో)

| | 1999-00 | 2000-01 | 2001-02 | 2002-03 | 2003-04 | 2004-05 |
|---|---|---|---|---|---|---|
| విశాఖపట్నం | 6.94 | 7.9 | 9.03 | 7.19 | 16.9 | 21.05 |
| కృష్ణా | 9.06 | 12 | 10 | 6 | 15 | 25 |
| గుంటూరు | 11 | 5 | 4 | 4 | 25 | 4.38 |
| కర్నూలు | 13.61 | -13.64 | 105.88 | 141.15 | 64.34 | 15.23 |
| నెల్లూరు | -0.92 | -63.55 | -18.78 | -130.18 | -102.6 | -160.4 |
| నల్గొండ | 120 | 126 | 86 | 76 | 135 | 141 |
| ప్రకాశం | 1.29 | -73.11 | -75.62 | 296.01 | -59.46 | -333.85 |

## ఆస్తుల విలువ (లక్షల్లో)

| | 1999-00 | 2000-01 | 2001-02 | 2002-03 | 2003-04 | 2004-05 |
|---|---|---|---|---|---|---|
| విశాఖపట్నం | 2300.17 | 2654.09 | 2790.15 | 3138.2 | 3290.64 | 3409.18 |
| కృష్ణా | - | 69 | 122 | 242 | 327 | 426 |
| గుంటూరు | 1706.5 | 1685.36 | 1698.98 | 1716.29 | 1448.38 | 1654 |
| కర్నూలు | -346.64 | -336.97 | -208.31 | -45.47 | 30.41 | 59.42 |
| నెల్లూరు | 425.86 | 438.98 | 345.31 | 395.97 | 238.24 | 132.48 |
| నల్గొండ | -391 | -217 | -126 | 95 | 548 | 720 |
| ప్రకాశం | 570.11 | 508.17 | 432.55 | 136.54 | 70.68 | -316.08 |